epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం-సెప్టెంబర్ 09-2023 పేజీలు : 2

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

జీ 20కి సర్వం సిద్ధం

రాకపోకల కోసం హిండన్ ఎయిర్ బేస్

- ప్రత్యేకంగా క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు
- మీడియా కోసం ప్రత్యేకంగా సెంటర్
- రష్యా, చైనా అధ్యక్షులు డుమ్మా

టి మీడియా, సెప్టెంబర్ 8,ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి:

ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన దేశాల కూటమిగా నిలిచిన జీ-20 శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని ఢిల్లీ ముస్తాబైంది. 9,10 జరిగే శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.అంతర్జాతీయ ఆర్థిక అంశాలతో పాటు ప్రపంచీకరణ బలోపేతంలో జీ20 దేశాల కూటమి కీలక పాత్ర పోషిస్తోంది. ప్రపంచ ఆర్థిక సహకారానికి కీలక వేదికగా నిలిచే జీ-20 దేశాల ప్రతిష్టాత్మక సదస్సుకు తొలిసారి భారత్ ఆతిథ్యమిస్తోంది.

రష్యా, చైనా అధ్యక్షులు డుమ్మా...

జీ20 సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ డుమ్మా కొట్టారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నెపంతో పుతిన్ డుమ్మా కొట్టారు. గల్వాన్ లోయ ఘటన అనంతర పరిస్థితుల్లో భారత్-చైనాల మధ్య సంబంధాలు పూర్తి స్థాయిలో ఇంకా మెరుగుపడకపోవడమే జిన్‌పింగ్ గైర్హాజరుకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ప్రత్యేకంగా క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు

విదేశీ అతిథుల కోసం.. జీ20 వేదిక అయిన భారత మండపం లోపల ప్రత్యేకంగా క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు చేశారు. దేశంలోని అన్ని రకాల సంస్కృతీ, సాంప్రదాయాలకు సంబంధించిన ఎన్నో విశేషమైన వస్తువులను అక్కడ అందుబాటులో ఉంచారు.

చేరుకున్న దేశాధినేతలు

ఢిల్లీలో జీ20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జరగబోతున్న సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రపంచ దేశాధినేతలు తరలివస్తున్నారు. ఇప్పటికే బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, జపాన్ ప్రధాని కిషిదా, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటొనియో గుటేరస్, అర్జెంటీనా అధ్యక్షుడు ఆల్బర్టో తదితరులు ఉదయం ఢిల్లీ చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రాత్రి ఢిల్లీకి చేరుకోన్నారు.

మీడియా సెంటర్‌ను మూడు భాగాలు

అంతర్జాతీయ మీడియా సెంటర్‌ను మూడు భాగాలుగా ఏర్పాటు చేశారు. దేశంలో ప్రవహించే మూడు ప్రధాన నదుల పేర్లను వాటికి పెట్టారు. మీడియా ప్రతినిధులు సులభంగా పనిచేసుకునే విధంగా అక్కడ ఏర్పాటు చేశారు.

మీడియా కోసం ప్రత్యేకంగా సెంటర్

జీ20 శిఖరాగ్ర సదస్సు దగ్గర మీడియా కోసం ప్రత్యేకంగా సెంటర్ ఏర్పాటు చేశారు. లోకల్‌తో పాటు ఇంటర్నేషనల్ మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా ఈ హాల్‌ని నిర్మించారు.

భద్రతా వలయంలో రాజధాని

సమావేశాల సందర్భంగా ఢిల్లీని శత్రుదుర్భేద్యంగా మార్చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. అలాగే టూవీలర్ పెట్రోలింగ్ చేపట్టారు. డ్రోన్లతో నిరంతరం నిఘాను పర్యవేక్షిస్తున్నారు. ఇలా ఢిల్లీ మొత్తం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది..

ప్రత్యేక ఆకర్షణగా నటరాజస్వామి విగ్రహం

ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ప్రత్యేక ఆకర్షణగా నటరాజస్వామి విగ్రహం నిలవనుంది.27 అడుగుల ఎత్తులో ఉన్న ఈ నటరాజ విగ్రహం దాదాపు 20 టన్నుల బరువు కలిగి ఉంది.సంప్రదాయ మైనపు పోత విధానంలో శిల్పశాస్త్ర కొలతలకు అనుగుణంగా ఈ విగ్రహాన్ని తమిళనాడులోని స్వామిమలైకి చెందిన స్థపతి రాధాకృష్ణన్ తయారు చేశారు.

కనీవినీ ఎరుగనిరీతిలో ఏర్పాట్లు..

దేశాధినేతల కుటుంబ సభ్యుల కోసం కనీవినీ ఎరుగనిరీతిలో ఏర్పాట్లు చేసింది భారత్. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళల వైభవం తెలియజేస్తూ ఆతిథ్యం ఇవ్వబోతోంది. అద్భుతమైన భారతీయ వంటకాలను వాళ్లకు రుచి చూపించబోతోంది. ఇలా ఈసారి జీ20 సదస్సును సభ్య దేశాల అధినేతలు చిరకాలం గుర్తుంచుకునేలా భారత్ ఏర్పాట్లు చేసింది.

సందడి సందడి..

జీ20 సదస్సుకు విదేశీ ప్రతినిధుల రాక ఇప్పటికే మొదలుకావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ మెగా ఈవెంట్‌కు యూరోపియన్ యూనియన్ నుంచి అధికారులు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులు, 14 అంతర్జాతీయ సంస్థల అధిపతులు హాజరు కానున్నారు.ఈ సదస్సు నిర్వహణను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విస్తత ఏర్పాట్లు చేసింది.

సందడి సందడి..

జీ20 సదస్సుకు విదేశీ ప్రతినిధుల రాక ఇప్పటికే మొదలుకావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ మెగా ఈవెంట్‌కు యూరోపియన్ యూనియన్ నుంచి అధికారులు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులు, 14 అంతర్జాతీయ సంస్థల అధిపతులు హాజరు కానున్నారు.ఈ సదస్సు నిర్వహణను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.

సరికొత్తగా ఢిల్లీ..

జీ20 సదస్సు కోసం దేశ రాజధాని ఢిల్లీ సరికొత్తగా మెరిసిపోతోంది. కలర్‌ఫుల్ లైట్లు, త్రీడీ ప్రదర్శనలు, వివిధ దేశాల జెండాలు, స్వాగత తోరణాలతో ఎప్పుడూ లేని విధంగా ఢిల్లీ సరికొత్తగా కనిపిస్తోంది..ఇలా జీ20 సదస్సు కోసం భారత్ అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసింది..ఒక రకంగా వచ్చిన వారికి పండుగ వాతావరణం కనిపించనుంది.

.ప్రధాని మోదీ బిజీ షెడ్యూల్..

మూడు రోజులపాటు ప్రధాని మోదీ బిజీ షెడ్యూల్‌లో ఉండనున్నారు. 15 ద్వైపాక్షిక సమావేశాల్లో మోదీ పాల్గొంటారు. ఇవాళ అమెరికా, మారిషస్, బంగ్లాదేశ్ అధినేతలతో భేటీ కానున్నారు. రేపు జీ-20 సదస్సుతో పాటు యూకే, జపాన్, జర్మనీ, ఇటలీ దేశాధినేతలతో విడిగా భేటీకానున్నారు. ఆదివారం ఫ్రాన్స్ అధ్యక్షుడితో మోదీ వర్కింగ్ లంచ్.. అనంతరం విడిగా కెనడా దేశాధినేతతో సమావేశం కానున్నారు. అలాగే.. కొమొరోస్, టర్కీ, యూఏఈ, దక్షిణ కొరియా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్, నైజీరియా అధినేతలతో ప్రధాని చర్చలు జరుపుతారు.

మన చరిత్ర, సంస్కృతి మాత్రమే కాదు..

ఢిల్లీలో మన చరిత్ర, సంస్కృతి మాత్రమే కాదు, జీ20 దేశాల చరిత్ర కూడా చాటిచెబుతున్నారు. ఈ దేశాల జాతీయ పక్షులను ఒక పార్కులో ఏర్పాటు చేశారు. లోహంతో వీటిని తయారుచేశారు. జీ20 సదస్సు కోసం వచ్చే అతిథులకు భారత సంగీత ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు. రోడ్లపక్కన, పార్కుల్లో ప్రత్యేక శిల్పాలను ఏర్పాటు చేశారు.

రాకపోకల కోసం హిండన్ ఎయిర్ బేస్

సమ్మిట్ సందర్భంగా భారత్ వస్తున్న అతిథుల రాకపోకల కోసం హిండన్ ఎయిర్‌బేస్ వినియోగించబోతున్నారు.70కి పైగా వీవీఐపీ జెట్‌లు సమ్మిట్ కోసం ఢిల్లీ విమానాశ్రయంలో దిగనున్నాయి.. దీంతో హిండన్ ఎయిర్ బేస్ దగ్గర నుంచి భారత మండపం వరకు.. ఎయిర్ పోర్స్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి.

అసెంబ్లీ ఎన్నికలపై...బీజేపీ ఫోకస్

రాష్ట్ర మంతటా బస్సు యాత్రలకు ప్లాన్

టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్:

కాషాయ పార్టీ క్యాడర్ లో జోష్ నింపడానికి ప్రణాళికలు రూపొందించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదాధికారులు, జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జ్ లు ప్రకాశ్ జవదేవకర్, సునీల్ బన్సాల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీ సోయం బాపురావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 17న హైదరాబాద్ విమోచన వేడుకలను పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో తెలంగాణ మూడు వైపుల నుంచి భారీ రథయాత్రలకు ప్లాన్ చేశారు. బాసర నుంచి హైదరాబాద్ వరకు ఒక ముఖ్య నేత నేతృత్వంలో యాత్ర.. సోమశిల నుంచి హైదరాబాద్ వరకు మరో ముఖ్య నేత ఆధ్వర్యంలో యాత్ర.. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు ఇంకో ముఖ్య నేత లీడ్ చేస్తూ యాత్ర నిర్వహించనున్నారు. 19 రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్ల మేర యాత్రలు సాగనున్నాయి. క్యాడర్ లో జోష్ నింపడమే లక్ష్యంగా బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారు. ఎవరు ? ఎక్కడ నుంచి ? బస్సు యాత్రలు చేస్తారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ చెరో వైపు నుంచి యాత్ర చేయడం కన్ఫర్మ్ అయ్యింది. మూడో వైపు నుంచి యాత్ర ఎవరు చేయాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. బండి సంజయ్, డీకే అరుణ ఇద్దరిలో ఎవరితో బస్సు యాత్ర చేయించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ ఉత్తర, దక్షిణ ధృవాలని.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనని మండల స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవలే ఇతర రాష్ట్రాల బీజేపీ ఎమ్మెల్యేలు పర్యటించి క్షేత్రస్థాయి రిపోర్ట్ ను అధిష్టానానికి అందించారు. వారు ఇచ్చిన రిపోర్ట్ లపై సమావేశంలో చర్చించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న నెగటివ్ విమర్శలను తిప్పికొట్టాలని నిర్ణయించారు. సనాతన ధర్మంపై తమిళనాడు ఉదయ్ నిధి వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని నిర్ణయించారు. ఈ నెల13న ఉదయం 11 గంటల నుంచి, 14 తేదీ ఉదయం వరకు నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై 24 గంటల పాటు నిరసన దీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 15న సాయుధ పోరాట వీరులను స్మరిస్తూ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. 17వ తేదీన ఉదయం అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ పతాకం ఎగురవేయాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమిత్ షా బహిరంగ సభ ఉంటుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. వివిధ కారణాలతో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, రఘునందన్ తదితరులు సమావేశానికి హాజరుకాలేదు. మొత్తంగా కమలనాథుల ప్రణాళికలు ఘనంగానే ఉన్నా.. ఏ మేరకు కార్యక్షేత్రంలో అమలు చేస్తారో చూడాలి.

నిమజ్జనంపై హైకోర్టు ఉత్తర్వులు

పీఓపీ విగ్రహాలను నిమజ్జనం వద్దు

టీ మీడియా, సెప్టెంబర్ 8 ,హైదరాబాద్:

వినాయక చవితి వేడుకలకు కౌంట్‌డౌన్ మొదలైంది. దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రి వేడుకలు ఎంతో సంబురంగా జరుగుతాయని తెలిసిందే. ఇంట్లో జరుపుకునే వేడుకలు ఒకెత్తయితే, గణేష్ మండపాల్లో జరిగే వేడుకలు మరో ఎత్తు. చిన్నా పెద్దా తేడా లేకుండా వినాయక చవితి వేడుకల్లో సంతోషంగా పాల్గొంటారు. ఇదంతా బాగానే ఉన్నా ప్రతీ ఏటా వినాయక చవితి నిమజ్జనం గురించి చర్చ జరుగుతుందనే విషయం తెలిసిందే. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో కోర్టులు నిబంధనలు విధిస్తూనే ఉంటాయి.వాతావరణ పరిరక్షణకు గాను పీఓపీతో తయారు చేసే విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని ఆదేశాలు జారీ చేస్తుంటారు. హుస్సేన్ సాగర్‌లో పీఓపీ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని గతేడాది తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అయితే ఈ ఏడాది కూడా ఇవే నిబంధనలు కొనసాగుతాయని కోర్టు స్పష్టం చేసింది. హుస్సేన్ సాగర్‌లో పీఓపీ విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జనం చేయకూడదని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనులను ఉపయోగించాలని ఆదేశించింది. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఈ ఏడాదికి కూడా కొనసాగుతాయని ఉన్నత న్యాయ స్థానం తేల్చి చెప్పింది.పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలపై నిషేధం ఎత్తివేయాలని కోరుతూ తయారీదారులు శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయమై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ తీర్పునిచ్చింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు కొట్టివేయాలన్న పిటిషనర్ల కోరికను కోర్ట్ తప్పుపట్టింది. వేణు మాధవ్ అనే న్యాయవాది.. గతేడాది హైకోర్ట్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ హుస్సేన్ సాగర్‌లో పీఓపీతో చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగినట్లు కోర్టుకు తెలిపారు. అయితే తగిన ఆధారాలతో ఎవరైనా కోర్టు ధిక్కరణ పిటిషన్ వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కోర్టు తెలిపింది. పీఓపీ విగ్రహాల తయారీదారులు వేసిన పిటిషన్‌పై విచారణను న్యాయస్థానం సెప్టెంబర్ 25 తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్రధాని మోదీతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

టి మీడియా, సెప్టెంబర్ 8,ఢిల్లీ :

జీ20 సమ్మిట్‌లో భాగంగా వచ్చిన దేశాధినేతలులో సాయంత్రం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ బైడెన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. జూన్‌లో వాషింగ్టన్‌లో ప్రధాని మోదీ అధికారిక పర్యటన సందర్భంగా తీసుకున్న నిర్ణయాలపై సాధించిన పురోగతిని ఈ సమావేశంలో ఇద్దరు అగ్రనేతలు సమీక్షించనున్నారు. ప్రస్తుతం ప్రపంచం మొత్తం చూపు దేశ రాజధాని ఢిల్లీపైనే ఉంది. అయితే చైనా, పాకిస్థాన్ రెండు దేశాలు మాత్రం ఈ జీ20 సమావేశానికి దూరంగా ఉన్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 85శాతం ఉన్న జీ20 దేశాలు వేదికపై కూర్చోబోతున్న తరుణంలో.. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ప్రధాని నరేంద్ర మోదీ భేటీపై చైనా, పాకిస్థాన్‌లు ఆందోళన చెందుతున్నాయనే చెప్పాలి. ఇక నరేంద్ర మోడీ, జో బిడెన్ మధ్య కెమిస్ట్రీ చాలా అద్భుతంగా ఉన్నప్పటికీ, ఇద్దరు నాయకులు గత 2 సంవత్సరాలలో 7 సార్లు కలుసుకున్నారు. అయితే ఈ స్నేహం ఇద్దరు నాయకుల మధ్య కాదు, రెండు దేశాల మధ్య ఉంది. మనం గణాంకాల గురించి మాత్రమే మాట్లాడినట్లయితే.. భారతదేశం, అమెరికా మధ్య వాణిజ్యం విలువ 128 బిలియన్ డాలర్లు. రక్షణ సంబంధం విలువ 21 బిలియన్ డాలర్లు.

అమెరికాలో 44 లక్షల మంది భారతీయులు:భారత్, అమెరికా మధ్య సంబంధాల గురించి మాట్లాడినట్లయితే దాదాపు 44 లక్షల మంది భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అందులో 12 లక్షల 80 వేల మంది ఎన్నారైలు. 38% వైద్యులు, 12% శాస్త్రవేత్తలు, 36% నాసా శాస్త్రవేత్తలు, 34% మైక్రోసాఫ్ట్‌లో, 28% ఐబీఎంలో ఉన్నారు. ఇది మాత్రమే కాదు, భారతదేశంలోని ప్రజలు అమెరికాలో నివసిస్తున్న అత్యంత శక్తివంతమైన వలసదారులు. వారు ఇప్పుడు అమెరికా అధ్యక్షుడి అత్యున్నత పదవికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ పదవికి నిక్కీ హేలీ, వివేక్ రామస్వామి పోటీ పడుతున్నారు. కొంతకాలంగా అమెరికాలో భారతీయ పండుగ దీపావళికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తోంది. న్యూయార్క్ సహా అనేక రాష్ట్రాల్లో దీపావళి జరుపుకుంటారు.

రెండు దేశాల మధ్య పాత సంబంధం

వాస్తవానికి రెండు దేశాల మధ్య సంబంధాల చరిత్ర కూడా చాలా పాతదనే చెప్పాలి. మన భూమిని ఆక్రమించుకోవడానికి చైనా ముందుకొస్తున్నప్పుడు భారత్‌కు అమెరికా సాయం చేసింది. ఇది 1962 నాటి ఇండో-చైనా యుద్ధంలో. అక్టోబర్ 20న చైనా లడఖ్, మెక్‌మాన్ లైన్‌పై ఏకకాలంలో దాడి చేసింది. ఆ సమయంలో అక్టోబర్ 28న అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ పీఎం నెహ్రూకు లేఖ రాసి అన్ని విధాలా సహాయాన్ని ప్రకటించారు. కొన్ని రోజుల తర్వాత యూఎస్ వైమానిక దళానికి చెందిన బోయింగ్ 707 విమానం నుంచి సహాయం భారతదేశానికి పంపబడింది. ఇప్పుడు 21వ శతాబ్దంలో మరోసారి చైనా ప్రపంచ దేశాలన్నింటితో దౌత్య వైరుధ్యాలను సృష్టిస్తోంది. ఈసారి కూడా భారతదేశం, అమెరికా పరస్పర సంబంధాలు కలిగి ఉన్నాయి.

రాష్ట్రపతి స్పెషల్ డిన్నర్

- మన్మోహన్, గౌడలకు ఆహ్వానం,ఖర్గేకు నో

టీ మీడియా, సెప్టెంబర్ 8 ,న్యూఢిల్లీ :

జీ-20 సదస్సును పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆతిథ్యమిచ్చే ప్రత్యేక డిన్నర్‌కు హాజరయ్యే అతిథుల జాబితాలో కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, ముఖ్యమంత్రులు, భారత ప్రభుత్వానికి చెందిన అన్ని విభాగాల కార్యదర్శులు, ఇతర ప్రముఖులు ఉన్నారు. మాజీ ప్రధానమంత్రులు డాక్టర్ మన్మోహన్‌సింగ్, హెచ్‌డీ దేవెగౌడను కూడా ఆహ్వానించారు. అయితే రాజకీయ పార్టీలకు చెందిన నేతలను మాత్రం ఆహ్వానించలేదు. కేబినెట్ మంత్రి హోదాను కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేను డిన్నర్‌కు ఆహ్వానించలేదు. ప్రత్యేక డిన్నర్‌కు ఆహ్వానం అందుకొని, విందుకు వారి రాకను ఖరారు చేసిన ముఖ్యమంత్రుల్లో నితీశ్ కుమార్, హేమంత్ సొరెన్, మమతా బెనర్జీ, ఎంకే స్టాలిన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మన్ ఉన్నారు. ఢిల్లిలోని ప్రగతి మైదాన్‌లో ఇటీవల పునరుద్ధరణకు నోచుకున్న ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ కాంప్లెక్స్‌లోని భారత్ మండపానికి చెందిన మల్టి ఫంక్షన్ హాల్లో ప్రత్యేక డిన్నర్ ఉంటుంది. అతిథులును అలరించడం కోసం డిన్నర్‌తో పాటుగా స్వల్పకాలిక సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

మహర్షి మనుతో పోల్చిన కాంగ్రెస్

జీ-20 సదస్సును పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆతిథ్యమిస్తున్న ప్రత్యేక డిన్నర్‌కు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేను ఆహ్వానించకపోవడంపై తమిళనాడు కాంగ్రెస్ నేత మోహన్ కుమారమంగళం కుల వివక్షను ఎత్తి చూపే వ్యాఖ్య చేశారు. సంస్కతంలో మనుస్మతి లిఖించిన పురాతన హిందూ మహర్షి మను వారసత్వాన్ని ప్రధాని మోదీ భుజానికి ఎత్తుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలను కీలకమైన కార్యక్రమాలకు ఆహ్వానించని ఉదంతాలను ఆయన ఎత్తి చూపారు. అయోధ్యలో రామమందిరం భూమి పూజకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను ఆహ్వానించలేదని, కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించలేదని కుమారమంగళం గుర్తు చేశారు.ఖర్గేను ఆహ్వానించకపోవడం పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సైతం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "విపక్ష నేతకు వారు విలువను ఇవ్వరని, జీ-20 సదస్సుకు మమ్మల్ని ఆహ్వానించరనే విషయాన్ని ఇది చెప్పకనే చెబుతోంది. దేశ జనాభాలో 60 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకత్వానికి వారు విలువ ఇవ్వడంలేదు" అని వయనాడ్ ఎంపీ ఆరోపించారు.

21న రెండోవిడుత

డబుల్ బెడ్రూం పంపిణీ : కేటీఆర్

టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్:

ఈ నెల 21న హైదరాబాద్‌లో రెండో విడుత డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహబూద్ అలీ, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న హైదరాబాద్ రెండో దశలో దాదాపు 13,300 ఇండ్లనుఅందించేలాఏర్పాట్లుచేసినట్లుపేర్కొన్నారు.అత్యంత పారదర్శకంగా పేదలకు మాత్రమే అందిస్తున్నామని.. డబుల్ బెడ్రూం ఇండ్ల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదన్నారు. లబ్ధిదారులను ఎంపికను ప్రభుత్వ అధికారులకే అప్పగించామని, లబ్ధిదారుల ఎంపికకు కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లో గహలక్ష్మి పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. పథకంలో భాగంగా ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

కర్ణాటకలో కమలానికి ఊరట

బీజేపీ, జేడీఎస్ మధ్య పొత్తు ఖాయం

టి మీడియా, సెప్టెంబర్ 8,బెంగుళూరు:

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ జాతీయ స్థాయిలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. కర్ణాటకలో బీజేపీకి జనతా దళ్ (సెక్యులర్) కొత్త బలాన్ని అందివ్వనుంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ-జేడీఎస్ మధ్య పొత్తు దాదాపు ఖాయమయ్యింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి చెవిచూసిన బీజేపీ, జేడీఎస్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకోవడం కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం. లోక్‌సభ ఎన్నికల్లో రెండూ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు బీజేపీ సీనియర్ నేత, కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప బెంగుళూరులో శుక్రవారం వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రెండు పార్టీల మధ్య అవగాహన ఉంటుందని కుండబద్ధలుకొట్టారు. ఇటీవల మాజీ ప్రధాని దేవెగౌడ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సమయంలో ఒప్పందంలో

భాగంగా జేడీఎస్‌కు నాలుగు సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించిన యడియూరప్ప.. ఈ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. జేడీఎస్‌తో పొత్తు బీజేపీకి కొత్త బలాన్ని ఇస్తుందని.. 25-26 స్థానాల్లో తాము గెలిచేందుకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీజేపీ, జేడీఎస్ క్రమంగా దగ్గరవుతూ వచ్చాయి. అయితే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని దేవెగౌడ ప్రకటన చేయడం రెండు పార్టీల క్యాడర్‌లోనూ కాస్త గందరగోళానికి గురిచేసింది. అయితే యడియూరప్ప చేసిన ప్రకటనతో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య పొత్తు ఖాయమని ఫుల్ క్లారిటీ వచ్చేసింది బీజేపీ, జేడీఎస్‌ల మధ్య అవగాహన కుదిరిందన్న యడియూరప్ప ప్రకటనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జగదీశ్శెట్టర్వ్యంగ్యాస్త్రాలుసంధించారు.రెండు విఫల పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నాయంటూ ఆయన ఎద్దేవా చేశారు. మరో గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఆ రెండు పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారీ పొత్తు ఉందని.. వచ్చే ఎన్నికల్లో బహిరంగ పొత్తు పెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. ఆ రెండు పార్టీలు ప్రజల విశ్వసనీయతను కోల్పోయాయని విమర్శించారు.

వీధి కుక్కల దాడి..

- **బాలుడికి గాయాలు**

టీ మీడియా, సెప్టెంబర్ 8 ,ఓదెల:

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో కుక్కల దాడితో, తీవ్రంగా గాయపడిన సిలివేరి సాయికుమార్ (8)తండ్రి, రాజేందర్, సాయంకాలం సమయంలో, రోడ్డుపైన ఆడుకుంటున్న బాలుడిపై, ఆరు కుక్కలు మొక్కుబడిగా దాడి చేశాయి, ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో, కింద పడిపోయిన బాలుడు, దారి మార్గాన వెళ్తున్న వారు చూసి కుక్కలను తరిమారు అనంతరం బాలుడిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, పలుమార్లు కుక్కలపై పత్రికలలో కథనాలు రాసినప్పటికిని పట్టించుకోని మండల అధికారులు, మండలంలోని చాలా గ్రామాలలో, కుక్కల మరియు కోతుల బెడద తలక మించిన భారంగా మారుతున్నాయి, పిల్లలను ఒంటరిగా బయటికి పంపించాలంటే చంపుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమాలు

టీ మీడియా, సెప్టెంబర్ 8, రామకృష్ణాపూర్:

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్‌లో శుక్రవారం ఓటరు నమోదు ఆక్టివిటీస్‌లో భాగముగా వార్డుల వారీగా వార్డు సభలు,ర్యాలిలు నిర్వహించారు. జిల్లా బాలుర ఉన్నత పాఠశాల నుండి రామాలయము చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.అలాగే 22 వార్డుల నందు వార్డుల సభలు నిర్వహించడము జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకొని వినియోగము చేసుకొనుటకు, ఓటు యొక్క ప్రాధాన్యత, సవరణ విషయములపై అవగాహన కల్పించడము జరిగినది. ప్రజలు తమ తమ వార్డులకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారు బిఎల్ఓ లను సంప్రదించి ఓటు నమోదు, తొలగింపు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమములో కమిషనర్ జి వెంకటనారాయణ,13 వ వార్డు కౌన్సిలర్ జడి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు జక్కబోయిన మంజుల, జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్.పి.లు, పట్టణ ప్రజా ప్రతినిధులు, వివిధ రకాల సంఘాలు, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగినది.

భారతదేశపు అల్లుడిగా.. ఇండియా టూర్ నాకు చాలా ప్రత్యేకం

బ్రిటన్ ప్రధానిరిషి సునాక్

- **ఢిల్లీలో జీ20 సందడి**

టి మీడియా, సెప్టెంబర్ 8,ఢిల్లీ :

భారత పర్యటన తనకు చాలా ప్రత్యేకమని అన్నారు భారత మూలాలున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఢిల్లీలో జరగబోతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం కోసం తన భార్య అక్షతా మూర్తితో కలిసి రిషి సునాక్ భారత్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శుక్రవారం ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. ఆయనకు కేంద్ర మంత్రి అశ్వినీ చౌబే స్వాగతం పలికారు.భారత్‌కు వచ్చే ముందు బ్రిటన్‌లో మీడియాతో సునాక్ మాట్లాడుతూ.. భారత్‌కు వెళ్లడం తనకు చాలా ప్రత్యేకమని చెప్పారు. 'జీ20 లీడర్స్ సమ్మిట్ కోసం ఢిల్లీ పర్యటన నాకు చాలా ప్రత్యేకమైనది. నన్ను భారతదేశపు అల్లుడి)గా పేర్కొంటున్నారు. ఆప్యాయతతోనే నన్ను అలా పిలుస్తున్నారని నేను ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిషి భార్య

అక్షతా మూర్తి.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి, సుధామూర్తి కుమార్తె అన్న విషయం తెలిసిందే. దీంతో రిషిని అందరూ 'భారత అల్లుడు' అంటూ సంబోధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ విధంగా స్పందించారు. మరోవైపు బ్రిటన్ ప్రధాని హోదాలో రిషి తొలిసారి ఇండియాలో అడుగుపెట్టారు. రిషికి ఢిల్లీలోని షాంగ్రిలా హోటల్‌లో బస ఏర్పాట్లు చేశారు. జీ20 సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీతో రిషి సునాక్ సమావేశం కానున్నారు.

ఢిల్లీలో జీ20 సందడి..

టి మీడియా, సెప్టెంబర్ 8,ఢిల్లీ:

దేశ రాజధాని నగరం ఢిల్లీలో జీ20 సందడి నెలకొంది. భారత్ అధ్యక్షత వహిస్తున్న ఈ సమావేశం ఢిల్లీలోని భారత మండపంలో 9-10 తేదీల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా పలు దేశాల అధ్యక్షులు, ప్రధానులు స్వయంగా హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలువురు ఢిల్లీ చేరుకున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా కూడా ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. అతిథుల రాకతో రాజధాని నగరం సందడిగా మారింది.

వచ్చే ఐదేళ్లలో భారతదేశమే పెద్దన్న

- **కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్**

టీ మీడియా , సెప్టెంబర్ 8, ఢిల్లీ:

చిన్న సెమీకండక్టర్ చిప్స్.. యావత్తు ప్రపంచ వ్యాపారంపై ప్రభావం చూపుతాయని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి కార్ల వరకు.. ఈ చిన్న సైజ్ సెమీకండక్టర్ చిప్స్ అనేక రంగాల్లో ఓ ముఖ్యమైన భాగమయ్యాయని తెలిపారు. ఈ క్రమంలోనే సెమీకండక్టర్ రంగంలో భారతదేశాన్ని అగ్రగామిగా మార్చేందుకు కేంద్రం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇటీవల జాతీయ మీడియా సంస్థ 'బట్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మంత్రి అశ్విని వైష్ణవ్ సెమీకండక్టర్స్ గురించి కొన్ని కీలక విషయాలను పంచుకున్నారు.చిప్ రంగం అనేది ఓ 'వేఫర్' అనే పొరలాంటి పరికరంతో మొదలవుతుందన్నారు అశ్వినీ



వైష్ణవ్. చిప్స్ కోసం బంగాళదుంపను ఎలాగైతే ముక్కలుగా కట్ చేస్తామో.. సిలికాన్‌తో తయారైన పెద్ద పెద్ద దుంగలను కూడా ముక్కలుగా కోసి.. ఇలాంటి 'వేఫర్స్'ను రూపొందిస్తారని తెలిపారు. 2023లో కేంద్ర ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా భారతదేశ సెమీకండక్టర్స్.. ఇండియా చిప్ మేకింగ్ కోసం ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలైన ఐబీఎం, ఏఎండీ, ఫాక్స్‌కాన్‌లను ఈ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ప్రతీ వేఫర్ పైభాగంలో చిన్న చిన్న చిప్స్ అనేవి ప్లాస్మా, లేజర్ వంటి వాటితో రూపొందించబడి ఉంటాయి. ఆపై మళ్లీ చాలా క్లిష్టమైన ప్రక్రియను ఉపయోగించి ప్రతీ చిప్‌ను ఆ పొర నుంచి బయటకు తీస్తారు. ఆ సమయంలో ఆ చిప్ కంటూ.. ఓ శరీరం ఒకటి ఇవ్వాలి. దానికి చుట్టూ సరైన వైరింగ్ చేయడమే కాదు.. విద్యుత్ సరఫరాను కూడా అందివ్వాలి. దీన్నంటిని కూడా వేరే ప్రత్యేకమైన ప్రక్రియ ద్వారా చేస్తారు.ఓ చిన్న మైక్రోచిప్.. దాని లోపల కిలోమీటర్ల వైరింగ్ చుట్టుకుని ఉంటుంది. ఎలాగంటే.! ఐదు లేదా ఆరంతస్తుల బిల్డింగ్‌కు ఎలాగైతే మెట్లు, లిఫ్ట్, కరెంట్, ప్లంబింగ్.. ఇలా ఎన్నో రకాల కనక్షన్లు ఉంటాయో.. ఈ చిన్నసైజ్ చిప్‌లో ఏకంగా ఐదు అంతస్తుల చిప్స్ దాగి ఉంటాయి. ఇందులోని ఎక్కువ భాగం భారతదేశంలోనే ఉత్పత్తి చేయబడుతుందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. సెమీకండక్టర్లు అనేవి భారతదేశంలో తయారు చేయబడితే.. ఇక్కడున్న పలు కంపెనీలకు ఎంతగానో మేలు చేకూరుతుందని మంత్రి స్పష్టం చేశారు.

బదిలీలు చేపట్టాలని నిరసన..

టీ మీడియా ,నడిగూడెం,సెప్టెంబర్ 8:

తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో దీర్ఘకాలికంగా ఒకే కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అధ్యాపకులకు వెంటనే బదిలీలు చేపట్టాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అధ్యాపకులు ప్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, వీరన్న, డాక్టర్ కొల్లు శ్రీనివాస్,రజిత, మదార్, ఉపేందర్ తో పాటు కార్యాలయ సిబ్బంది వెంకటాచారి, అన్వేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో బైక్ మెకానిక్ మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 8,నడిగూడెం :

మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన షేక్ రహీం విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితేవల్లాపురం గ్రామానికి చెందిన షేక్ రహీం గ్రామంలో బైకు మెకానిక్ గా వాటర్ సర్వీసింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం తమ వృత్తిరీత్యా వాటర్ సర్వీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ విద్యుత్ ఘాతంతో మృతి చెందటంతో గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు: సర్పంచ్

టీ మీడియా , సెప్టెంబర్ 8,నడిగూడెం :

గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టినట్లు సర్పంచి గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో గల వీధులలో, కాలువలలో రోడ్లకు ఇరువైపులా దోమల మందు పిచికారి చేపించినట్లు తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది తో బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. గ్రామ ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అంగన్వాడీ సమస్యలు తిరేది ఎప్పుడు

టీ మీడియా ,సెప్టెంబర్ 8,ముత్తారం :

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ని మూడో వార్డ్ ఫై ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కూరుస్తున్న నేపథ్యంలో వరద నిరు ప్రవహించింది అది చిన్న పాటి స్విమ్మింగ్ పుల్ గా మరింది చిన్న పిల్లలు ఉంటారు ఇప్పుడు వచ్చేది సిజినల్ వ్యాధులు వస్తుంటాయి అధికారుల కు ప్రజా ప్రతినిధులకు ఎంత చెప్పిన పట్టిచుకోవడం లేదు అని అవార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అవార్డు ఫై కాల్వలు తియ్యక ప్రజలు ఇండ్లలో నిరు ప్రవహిస్తుంది గ్రామ పంచాయతీ కార్యదర్శి చెప్పిన పట్టిచుకోవడం లేదు అని అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంగన్వాడీ గోడల్లు తడిసి పగులు మధ్య ల పిల్లల తల్లీ దండ్రుల బిక్కు బిక్కు మంటున్నారు. మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి ఎన్నాళ్లు పడుతుంది అని ఇన్ని రోజుల నుంచి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం అని వెంటనే అధికారులు స్పందించి అంగన్వాడీ పనులు పూర్తి చేయాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జానపాడ్ దర్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే

టి మీడియా, సెప్టెంబర్ 8,జానపాడు :

దుర్గా.హుజర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం పాలకీడు మండల పర్యటనలో భాగంగా .జాన్ పాడు దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.. ఈ సందర్భంగా పవిత్ర జాన్ పాక్ షరీఫ్ దర్గాకు చాదర్‌ని సమర్పించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు,పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

సంబరాలకు ఎమ్మెల్యే చిన్నయ్యను ఆహ్వానం

టీ మీడియా, సెప్టెంబర్ 8, జన్నారం:

మండల కేంద్రంలో ఆదివారం రోజున నిర్వహించే పోలాల పండుగ సంబరాలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను రావాలని కోరుతూ ఎస్ సిటి సంస్థ చైర్మన్, టిఎన్ ఎం వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మండల కేంద్రంలోని ఆర్ఆర్ఎస్ కన్వెన్షన్ సెంటర్లో తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం, నేతకాని కుల సంఘం జన్నారం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోలాల అమావాస్య పండుగ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరుకావలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగ ప్రాముఖ్యతను,నేతకాని సమాజం పండుగ అనుసరిస్తున్న విధానాలను నేటితరానికి అందించి జాతి ఐక్యతను పెంపొందించే కార్యక్రమాల్లో భాగంగా ఈ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ను మూడవసారి విజయం సాధించేవిధంగా నేతకాని విద్యార్థి సంఘం పనిచేయాలని బెల్లంపల్లి శాఖను కోరారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎం వి ఎస్ రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, ఎస్.సీ.టి నాయకులు మంతేన వెంకటేష్,గట్టు ముజ్జన్న,గందోరి రవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలో చేరికలు...

టి మీడియా, సెప్టెంబర్ 8,. హుజూర్ నగర్:

మండలం లోని గానుగబండ, కొండాయిగూడెం గ్రామాలకు చెందిన నలభై కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సమక్షంలో సిపిఐ లో చేరినారు.. చేరిన వారికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షులు ఉస్తేలా సజన,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వారికి సిపిఐ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ, పేదల సమస్యలపై అను నిత్యం పోరాడే సిపిఐ పార్టీ లో చేరుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుచూ, పార్టీ ఇచ్చే పిలుపులన్నిటిలో పాల్గొంటూ, క్రమశిక్షణ గల కార్యకర్తలు గా వుండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ లో చేరటం గర్వం గా ఉన్నదని, కమ్యూనిస్ట్ పార్టీ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కంబాల శ్రీనివాస్, ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, బందు రామయ్య, మాతంగి దానెలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డిని న్మానించిన కాంగ్రెస్ నాయకులు

టి మీడియా,సెప్టెంబర్ 8,హుజూర్ నగర్:

పేద ప్రజల ఆశాజ్యోతి, పట్టు విడవని విక్రమార్కుడు వలే హుజూర్ నగర్ నియోజకవర్గం నీ అభివద్ధి పథంలో నడిపిన నల్లగొండ పార్లమెంటు సభ్యుడుకెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు దగ్గుపాటి బాబురావు సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యుడిగా నియమితులైన , కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు. పదవుల కోసం పని చేసే వారు ఉన్నారో లేదో తెలియదు కానీ ఉత్తమ్ అన్న కోసం పనిచేసే మాలాంటి అభిమానులు వేల సంఖ్యలో ఉన్నారు. అందులో రాముడికి హనుమంతుడుల నేను కూడా ఉన్నా.ఉన్నత ఆశయాలతో ప్రజలకు మంచి చేయాలన్న మీ తపన నన్ను మీ అభిమానిని చేసింది ప్రజల కోసం అభివృద్ధి కోసం పనిచేసే మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు.. ఈ సన్మాన కార్యక్రమంలో మామిడి రాజేష్, కోల్లపూడి ప్రేమ్ చంద్, కోల్లపూడి సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లను పరిశీలించిన సాముల జైపాల్ రెడ్డి

టి మీడియా.,సెప్టెంబర్ 8,మేళ్ళ చెరువు/ చింతల పాలెం:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో తమ్మవరం, కృష్ణపట్టే ప్రాంత రైతు మిత్రులకోసం ఎంతో కషి చేసి జీవిత కాలం గుర్తుండేలా ఎర్పాటు చేసిన లిఫ్ట్ నీ హుజూర్ నగర్ కాంగ్రెస్ నాయకులు సాముల జైపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు..ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ..ఎక్కడో ఉన్న మారుమూల గ్రామానికి అస్సలు రోడ్డు మార్గమే లేని గ్రామానీకి రోడ్డు వచ్చేలా, ప్రతి ఎకరా కు నీరు వచ్చేలా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మన ఉత్తమ్ కుమార్ రెడ్డ అని గుర్తు చేశారు.. మన ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వం మళ్ళీ వేసింది లేదని, ఇది ప్రజలు గుర్తుచేసుకోవాలని, ఈ సారి మళ్ళీ మన ప్రభుత్వం వచ్చేలా కృషి చేసి మన ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మైహూం ఇండస్ట్రీలో కృష్ణాష్టమి వేడుకలు

టి మీడియా ,సెప్టెంబర్ 8, మేళ్ళ చెరువు:

మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ నగర్ కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీ భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయము నందు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో కాలనీవాసులు పిల్లలు అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతి నిధులు సుధాకర రావు, జి యం నాగేశ్వరావు, మైన్స్ జీయం శ్రీనివాసరావు, పర్సనల్ డిపార్ట్మెంట్ రాము రావు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్నా

టీ మీడియా ,నడిగూడెం ,సెప్టెంబర్ 8,

పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలం లోని గుడిబండ, భీక్య తండా గ్రామాలకు చెందిన 90 మంది పేదలకు జిఓ నెంబర్ 58 ప్రకారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కొండ సైదయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎంఆర్ఓ సాయ గౌడ్, అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్స్ వేతనములకు మైహూం ఇండస్ట్రీ రూ.లక్ష

టి మీడియా. సెప్టెంబర్ 8. మేళ్ళ చెరువు:

స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా మండలంలో వెంకట రామాపురం గ్రామము నందు ప్రభుత్వ యుపి స్కూల్ నందు పని చేస్తున్న స్వీపర్స్ 2023-24 సంవత్సర వేతనముల కొరకు మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు లక్ష రూపాయల చెక్ ని వెంకట రామా పురం బిఆర్ ఎస్ నాయకులు వీర నాగిరెడ్డి , పాఠశాల హెడ్ మాస్టర్ గోవింద నాయక్ కి సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, అడ్వైసర్ జగన్నాధరావు అందచేశారు.ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతి నిధులు రత్నం, శ్రీనివాస్, శ్రీహరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.